క్లుప్తంగా

అసైన్డ్ భూముల్లో డీఎల్‌పీఓ విచారణ

నెక్కొండ : మండల కేంద్ర శివారులోని సర్వే నంబర్ 215లోని అసైన్డ్ భూముల్లో నర్సంపేట డీఎల్పీఓ వేదవతి శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం దళితుల ఇచ్చిన భూముల జోలికి ఎవరూ వెళ్లొద్దని స్పష్టం చేశారు. కొందరు దళిత రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తాను భూములను సందర్శించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని చెప్పారు. కాగా సుమారు 50 ఏళ్ల క్రితం తమకు నాటి ప్రభుత్వం జీవనోపాధి కోసం భూమి పంపిణీ చేసిందని దళితులు డీఎల్పీఓ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో గ్రామ ఈఓ సదానందం, దళిత రైతులు ఈదునూరి వెంకన్న, కందిక సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కారోబార్ మృతి



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట కారోబార్ దూకుంట్ల రాములు (52) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతదేహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

చికిత్స పొందుతున్న యువకుడు..

ఖానాపురం : ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండలంలోని నాజీతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తండాకు చెందిన జర్పుల కిషన్ (40) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. గురువారం నాడు కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాకు యత్నించాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి అతడిని చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య భద్రమ్మ, ఇద్దరు పిల్లలున్నారు. భద్రమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రిక్షా కార్మికుడు..

నల్లబెల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నారక్కపేట గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడు శనిగరం శంకర్ (49) శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై రామారావు మీడియాకు వివరాలు వెల్లడించారు. గత నెల 25న శంకర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో శంకర్ తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. కాగా చికిత్స పొందుతున్న శంకర్ పరిస్థితి విషమించి మృతి చెందాడు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు పరామర్శ




పర్వతగిరి : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావును మండలంలోని ఏనుగల్‌లోని భక్త ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ బాధ్యులు శుక్రవారం కలిసి పరామర్శించారు. మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా నారాయణరావును ఆలయ కమిటీ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఆలయ నిర్మాణం, గ్రామ అభివృద్ధి, తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు గూడ నరేందర్‌వర్మ, గద్దం లింగమూర్తి, శీలం నాగరాజు, కానుగంటి పూర్ణచందర్, కీసరి రవి తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన నాయకులు



గీసుకొండ : స్థానిక సీఐ బాబూలాల్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, చిన్నపెల్లి కుమారస్వామి, కొత్తగట్టు బాలకృష్ణ, మండల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన..



పర్వతగిరి : బీజేపీ నాయకుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను స్థానిక వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు తన పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా అరూరికి పుష్పగుచ్ఛం అందజేశారు. రాజకీయ పరిణామాలపై చర్చించారు.

చెన్నారావుపేట : మొక్కలు నాటుతున్న ప్రత్యేక అధికారి బాలకృష్ణ



పర్వతగిరి : మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్



మొక్కలు నాటి సంరక్షించాలి

చెన్నారావుపేట : సమాజంలోని ప్రతీఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ దయాకర్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో, కందిగడ్డ తండాలోని మెగా ప్లాంటేషన్‌లో శుక్రవారం వారు మొక్కలు నాటి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు ఆక్సీజన్ అందించేలా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీఓ శ్రీధర్ రాజు, పంచాయతీ కార్యదర్శులు వికాస్, శ్యామ్, నర్సింహరాములు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో, మోత్యతండాలోని క్రీడా ప్రాంగణంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆర్టీసీ డీఎం పద్మావతి, ఏపీఓ సుశీల్‌కుమార్, ఈసీ రాజు, టీఏ గణేశ్, పంచాయతీ కార్యదర్శులు రఘు, రంజిత్, ఐకేపీ సీసీలు రమాదేవి, కాంతయ్య, ఎఫ్ఏలు లింగమూర్తి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని పశు వైద్యాధికారి కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ కిరణ్‌కుమార్ మొక్కలు నాటి మాట్లాడారు. వనమహోత్సవం కింద పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాల్సిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. మొక్కలతోనే మానవ మనుగడకు బాటలు పడతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, ఏఎన్ఎం సునీత, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : మొక్కలు నాటుతున్న తహసీల్దార్



గీసుకొండ : మచ్చాపూర్‌లో..

రాయపర్తి : మండలంలోని గణేశ్‌కుంటతండాలో వనమహోత్సవం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కారోబార్ మూనావత్ రవి, లకుపతి, మూన్యా, వీఓ అధ్యక్షురాలు విమల, వీరస్వామి, రాజు, మాజీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో వనమహోత్సవం నిర్వహించారు. మండలంలోని ఎంపిక చేసిన 45 ప్రాంతాల్లో 13 వేల 500 మొక్కలు నాటినట్లు ఏపీఓ చంద్రకాంత్ తెలిపారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేశ్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ కమలాకర్, ఏపీఎం సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : గణేశ్‌కుంటతండాలో..



నల్లబెల్లి : రుద్రగూడెంలో..

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంలో ఎంపీఓ కూచన ప్రకాశ్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటి పరిరక్షించాలని సూచించారు. అత్యధికంగా మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ నాటిన అన్ని మొక్కలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో అధికారుల తనిఖీ



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అధికారులు

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలోని శ్రీలక్ష్మిగణపతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును స్థానిక తహసీల్దార్, పోలీసుల సమక్షంలో టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లయిస్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ధాన్యం, నిల్వల వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినా, అవకతవకలకు పాల్పడినా మిల్లును బ్లాక్‌లిస్టులో పెట్టడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ములుగు టాస్క్‌ఫోర్స్ డీఎండీసీఎస్ఓ బి.రాంపత్తి, మహబూబాబాద్ డీఎంసీఎస్ కృష్ణవేణి, టాస్క్‌ఫోర్స్ ఎస్సై ఎన్.శ్రీనివాసరావు, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్‌సాగర్, వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా షాపులపై ఎక్సైజ్ దాడులు

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేటలోని కిరాణా షాపులపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సీఐ స్వరూప మీడియాకు వివరాలు వెల్లడించారు. కిరాణా షాపుల్లో దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి వినియోగించే 180 కిలోల బెల్లం, 50 కిలోల చక్కెర, 4 కిలోల ఈస్ట్ పౌడర్ స్వాధీనం చేసుకుని యజమానిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటుసారా, గుడుంబా తయారీలకు పాల్పడిన వారిపైనా కాకుండా ముడిసరుకు విక్రయించే వారిపైనా చట్టరీత్యా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆ శాఖ ఎస్సైలు ఎ.సరిత, జి.గంగాధర్, సిబ్బంది శ్రీధర్, సీహెచ్.రమేశ్, పి.రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న సరుకుతో సీఐ, సిబ్బంది

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



సంగెపు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేట మండలంలోని సంగెపువాగు, కొత్తపల్లిలోని ఆకేరువాగుల నుంచి ఇసుక అక్రమంగా రవాణా అవుతోంది. అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లోని మట్టిని ట్రాక్టర్లలో పోసి మోటార్లతో కడుగుతున్నారు. గతంలో అధికారులు కట్టడి చేసినా మళ్లీ అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని ఇసుక దందాను అరికట్టాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల నిరసన

రాయపర్తి : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉదయం సమయాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన తెలిపారు. గతంలో పాఠశాల ఉదయం సమయం 9 గంటలకు ఉండగా తాజాగా 8 గంటలకు మార్చడంతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో మాదిరిగానే పాఠశాలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవీప్రసాద్, సునీలా, ప్రభ, శోభ, అనిత, వాణి, ప్రవంతి, శ్రీదేవి, మమత, పవిత్ర, అఖిల, జ్యోతి, రేణుక, మాలతి, రాజ్యలక్ష్మి, నాజియా బేగం, దీపిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల అభివృద్ధికి సహకరించండి

పర్వతగిరి : మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య, పేరెంట్స్ కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును కోరారు. ఈ మేరకు హనుమకొండలో ఎమ్మెల్యేను శుక్రవారం కలిసి మాట్లాడారు. హాస్టల్‌లో కల్పించాల్సిన వసతులు, అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు సింగారపు గోపాల్, వేల్పుల కుమారస్వామి, ఆరూరి అశోక్, ముజ్జిగ అనిల్‌రావు, తనుగుల శ్రీవిద్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేసిన కడారి సూరయ్య ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామస్తులు శుక్రవారం రూ.20 వేల సాయం అందజేశారు. వాట్సాప్ ద్వారా గ్రామస్తులు, యువకులు ఆర్థిక సాయం కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా సమకూరిన నగదును సూరయ్య కుమారుడు రంజిత్‌కు అందజేశారు. కార్యక్రమంలో జనగాం శ్రీనివాస్, శాబోతు శ్రీనివాస్, కంది కిషన్, జనగాం మల్లికార్జున్, ముజ్జిగ అనిల్‌రావు, కాగితాల పరమాత్మచారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని రామ్‌రాజ్ థియేటర్ ఎదుట ఆగి ఉన్న స్కూటీతోపాటు పక్కనున్న ఇద్దరు వ్యక్తులను ట్రాక్టర్ ఢీకొట్టగా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

గ్రామాల్లో సీడ్‌బాల్స్ తయారీ ముమ్మరం



దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో సీడ్ బాల్స్ తయారీ ముమ్మరంగా సాగుతోంది. పంచాయతీ సిబ్బంది శుక్రవారం ఎర్రమట్టి, సేంద్రియ ఎరువు, రంపపు పొట్టుతోపాటు వేప, నేరుడు, కానుగ, నిమ్మ, తదితర విత్తనాలను కలిపి ఉండలుగా తయారు చేశారు. మండలంలోని 34 గ్రామాల్లో 34 వేల సీడ్ బాల్స్ తయారు చేసి అటవీ శాఖ, డీఆర్‌డీఓలకు పంపనున్నట్లు ఏపీఓ శ్రీనివాస్ తెలిపారు. సీడ్స్ బాల్స్ తయారీని ఏపీఓ శ్రీనివాస్, ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు సమ్మయ్య, భద్రు, రాజు, మౌనిక పర్యవేక్షించారు.

ప్రత్యేక అధికారిగా ఉషాదయాళ్



నెక్కొండ : మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయాళ్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీఓ, కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఉషాదయాళ్ మాట్లాడారు. మండల అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరేశ్, సూపరింటెండెంట్ జానకీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పేరుతో రోడ్ల ధ్వంసం



పర్వతగిరి : తాగునీటి పైపులైన్ లీకేజీల మరమ్మతు పేరుతో మండల కేంద్రంలోని సీసీ రోడ్లను గ్రామ పంచాయతీ సిబ్బంది ధ్వంసం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో ఇటీవల నిర్మించిన సుమారు 10 సీసీ రోడ్లను జీపీ సిబ్బంది పగులగొట్టారు. కోట్ల రూపాయల విలువైన సీసీ రోడ్లను పగులగొట్టడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసు కళాజాతా



రాయపర్తి (వర్ధన్నపేట): వర్ధన్నపేట మండలంలోని బండౌతాపురంలో పోలీసులు శుక్రవారం రాత్రి కళాజాతా నిర్వహించారు. విద్య, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, ఈవ్‌టీజింగ్, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, షీ టీమ్స్, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, సైబర్ టోల్‌ఫ్రీ నంబర్ 1930, తదితర సామాజిక అంశాలపై నాటిక ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఏఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది రమేశ్, బుచ్చిరాజ్, కళాజాత బృందం ఇన్‌చార్జి నాగమణి, సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్‌రాజ్, చిరంజీవి పాల్గొన్నారు.

‘పాలాయి’కి ఘనసన్మానం



నర్సంపేట : శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు



చెన్నారావుపేట : పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకట్‌రెడ్డి



ఖానాపురం:హరిబాబును సన్మానిస్తున్న నాయకులు



సంగెం : బాలకృష్ణను సన్మానిస్తున్న నాయకులు

నర్సంపేట : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పాలాయి శ్రీనివాస్‌ను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్‌కు పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్, నియోకవర్గ ఉపాధ్యక్షుడు రూపిక తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పాలాయి శ్రీనివాస్‌ను మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్, నాయకులు గజ్జి రాజు, వీరయ్య, కుండె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌గా ఎంపికైన హరిబాబుకు..

ఖానాపురం : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా ఎంపికైన శాఖమూరి హరిబాబును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్, బుధరావుపేట అధ్యక్షుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి..

సంగెం : మండలంలోని కాపులకనిపర్తి ఎంపీటీసీ పదవి కాలం ముగిసిన నేపథ్యంలో సుతారి బాలకృష్ణను విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా సన్మానించారు. మెమోంటో అందజేసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి, నాయకులు బండ్లోజు నర్సింహచారి, కలకొండ దేవేంద్రచారి, సదాశివుడు, రాచమల్ల కోదండరాములు, కాగితాల సాంబయ్య, శ్రీరామోజు వేణు, గురునారాయణ, రాజు, సత్యనారాయణ, విశ్వనాథం, ప్రసాద్, భాస్కర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్, విడుదల



రాయపర్తి : మాట్లాడుతున్న సతీశ్, నాయకులు



చెన్నారావుపేట : అరెస్టైన నాయకులు

రాయపర్తి (వర్ధన్నపేట) : నిరుద్యోగుల సమస్యలపై తలపెట్టిన ఆందోళనకు తరలి వెళ్లేందుకు సిద్ధపడిన బీజేవైఎం, ఏబీవీపీ నాయకులను వర్ధన్నపేట పోలీసులు ముందస్తుగా శుక్రవారం అరెస్ట్ చేసి తదనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా అరెస్టైన వారిని బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీశ్, జిల్లా నాయకుడు కుందూరు మహేందర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో కలిసి పరామర్శించి మాట్లాడారు. నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. వెంటనే నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

చెన్నారావుపేట : బీజేవైఎం మండల అధ్యక్షుడు కొంకటి నవీన్‌రెడ్డి, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్, నాయకులు కొండ్లె లక్ష్మీనర్సయ్య, అఖిల్, నవీన్, రవితేజ, తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. తదనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

ఖానాపురం : నిరుద్యోగుల సమస్యలపై తలపెట్టిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి బయల్దేరిన నాయకులను ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల హేమంత్, బీజేపీ నాయకులు బూడిద ముకేశ్ కుమార్, ఆబోతు రాజుయాదవ్, ఎస్ఎఫ్ఐ నాయకుడు యార ప్రశాంత్‌లను అదుపులోకి తీసుకుని నిరసనకు వెళ్లకుండా అడ్డుకున్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



విద్యార్థులకు నోట్‌బుక్స్, కంపాక్స్ బాక్స్‌లను అందిస్తున్న ఉపాధ్యాయులు

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేట మండలంలోని భవానీకుంటతండాలోని మండల ప్రజాపరిషత్ స్కూల్‌లో ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయుడు ఆర్.బుచ్చయ్య విద్యార్థులకు నోట్‌బుక్స్, కంపాక్స్ బాక్స్‌లు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. అనంతరం ఇక్కడకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సింగారపు రాజయ్య, ఉపాధ్యాయులు ఎస్.రమాదేవి, సంధ్యారాణి, అంగన్‌వాడీ సిబ్బంది మంజుల, మౌనిక, వినోద, వసంత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్సై శ్రీనుకు అండగా నిలవాలి’

నల్లబెల్లి : అధికారులు, సిబ్బంది వేధింపులు తాళలేక ఆత్మహత్యకు యత్నించిన ఎస్సై శ్రీరాముల శ్రీనుకు ప్రభుత్వం అండగా నిలవాలని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పోలీస్‌స్టేషన్లలో పని చేసిన ఎస్సై శ్రీను పలువురు పేదలకు అండగా నిలిచి సేవలు అందించారని చెప్పారు. సేవ గుణం కలిగిన ఎస్సై ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుడి కుటుంబానికి బెస్ట్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.